# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

- ఎమ్మెల్యే అబ్రహం
- అభివృద్ధి పనులకు భూమి పూజ

రాజోళి, జూన్ 19 : తెలంగాణ ప్రభుత్వం పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తున్నదని ఎమ్మెల్యే అబ్రహం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తుమ్మిళ్ల, పచ్చర్ల గ్రామాల్లో రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు నాగరికతకు దూరమై, అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులకు పడ్డారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుడుతూ మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితోత్సవంలో ప్రకృతి వనాల్లో మొక్కలను సంరక్షించిన సిబ్బంది ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ ముఖ్యనేతలు, ప్రజలు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

ఇటిక్యాల, జూన్ 19 : గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే అబ్రహం పేర్కొన్నారు. మండలకేంద్రం నుంచి ఉదండాపురం వరకు 5.3 కిలో మీటర్ల రోడ్డును రూ.3.2కోట్లతో నిర్మిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేయనున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశం ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చెందుతున్నదని, ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపారని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అయ్యమ్మ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జయచంద్రారెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఇటిక్యాల- ఉదండాపురం బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

## పదో పటాలంలో 'హరితోత్సవం'

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 14 : ఇటిక్యాల మండలం ఎర్రవల్లిలోని పదో పటాలంలో సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కమాండెంట్ రాంప్రకాశ్ ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, ఎస్పీ సృజన ముఖ్య అతిథిగా హాజరై పదో పటాలంలో ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌శర్మ, ఆర్ఐ రాజారావు, ఎంపీడీవో రాఘవ, ఎంపీవో భాస్కర్, ఏపీవో అనిల్, ఈసీ కృష్ణతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా షేక్‌పల్లిలో ఎంపీపీ స్నేహ ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు బీఆర్ఎస్ నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పదో పటాలంలో నర్సరీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్, ఎస్పీ

# నేరస్తులకు శిక్ష పడేలా చేయాలి

- నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ సృజన

గద్వాల అర్బన్, జూన్ 19 : నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయడంతోపాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పక్షాన నిలబడాలని ఎస్పీ సృజన పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, యూఐ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరిగే నేరాల్లో పకడ్బందీగా విచారణ చేసి నిందితులపై కఠినంగా వ్యవహరించాలని, కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్నా ఆయా కేసుల్లో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని, అందుకు అవసరమైనా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. వర్టికల్, సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, అక్రమ దందాలపై పూర్తిగా దృష్టి సారించాలని, వీటిపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఆమె సూచించారు.

### భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించాలి

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నందున సంబంధిత పోలీస్ అధికారులు తమ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల ముందు సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వదంతులు వ్యాపింపజేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రంగస్వామి, సాయుధ దళ డీఎస్పీ ఇమ్మాన్యుయేలు, సీఐలు చంద్రశేఖర్, శివకుమార్, శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ సృజన

### సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలి

గద్వాల అర్బన్, జూన్ 19 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును చట్టప్రకార పరిష్కరిస్తామని, సివిల్ సమస్యలను మాత్రం బాధితులు కోర్టులో పరిష్కరించుకోవాలని ఎస్పీ సృజన ఫిర్యాదుదారులకు సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 21మంది నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారుకు ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

మల్దకల్, జూన్ 19 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో సోమవారం ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, నర్సింహులు, గోవర్ధన్‌శెట్టి, భాగ్యలక్ష్మి, శ్రీనాథ్, జయరాములుతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్వ్యూలు

అయిజ, జూన్ 19 : మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నర్సయ్య తెలిపారు. ఎస్బీఐ, ఏపీజీవీబీ, యూనియన్ బ్యాంకుల నుంచి రుణాలు అందించేందుకు అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

## రోడ్డు పనులు పూర్తి చేయాలి

అయిజ, జూన్ 19 : మున్సిపాలిటీ పరిధిలోని పర్ధిపురం డంపింగ్ యార్డు, ఎఫ్ఎస్‌టీపీ షెడ్డుకు వెళ్లేందుకు అనువుగా వేస్తున్న అప్రోచ్ రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న అధికారులకు సూచించారు. సోమవారం పర్ధిపురం సమీపంలో చేపట్టిన రోడ్డు పనులను చైర్మన్ పరిశీలించారు. పాత నక్షా మేరకు సర్వే చేయించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు పనులు చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సయ్య, ఏఈ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 19: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం ఇటిక్యాల మండలం ఎర్రవల్లి గోషాల వద్ద చోటుచేసుకున్నది. పోలీసుల కథనం మేరకు గద్వాల నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న బొలెరో, ఎర్రవల్లి నుంచి గద్వాల వైపు వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో బొలెరో డ్రైవర్ జంగిలి పరశుకు గాయాలు కాగా గద్వాల దవాఖానకు తరలించారు.

# ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు తనిఖీ చేయాలి

గద్వాల, జూన్19 : గోదాంలో ఉన్న ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ఫస్ట్ లెవల్ తనిఖీ చేసి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఉన్న ఈవీఎం పాత గోదాంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈసీఎల్ హైదరాబాద్ నుంచి వచ్చిన 9మంది బృందం మొదటి స్థాయి భౌతిక పరిశీలన ఎనిమిది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ యూనిట్లు 1070, కంట్రోల్ యూనిట్లు 837, వీవీప్యాట్స్903 లను పూర్తి స్థాయిలో పరిశీలించాలని వారికి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాములు, కలెక్టరేట్ అధికారులు వరలక్ష్మి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

గద్వాల అర్బన్, జూన్ 19 : మద్యం, సీహెచ్, బెల్లం, డ్రగ్స్ తదితర అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు అబ్కారీశాఖ సీఐ గోపాల్ పేర్కొన్నారు. సోమవారం గద్వాల సర్కిల్ పరిధిలోని కేటీదొడ్డి, మల్దకల్ మండలాల్లో అబ్కారీ శాఖ ఎస్సైలు రాజేందర్‌రెడ్డి, గోవర్ధన్ రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. కేటీదొడ్డి మండలం ఉమిత్యాలతండాకు చెందిన నేనావత్ శంకర్ రెండు లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rukkannapally Village కి చెందిన Kethavath Naresh S/o Kethavath Chinna (K. Chinya Naik), aged 22 years, Occ: Agriculture, R/o H.no.8-129, Rukkannapally Village, Ghanpur Mandal, Wanaparthy Dist. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్థి వివరాలు: Residential H.No.2-79, an extent of 130.88 Sq.yards, RCC roof plinth area 652 Sq.fts., situated within the limits of Rukkannapally Village, Ghanpur Mandal, Wanaparthy Dist.

హద్దులు : **East :** Remaining land of Donor, **West:** House of Kethavath Ramulu, **North:** Road, **South:** Open place of Kethavath Sakru.

**K. CHANDRA MOULI** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rukkannapally Villageకి చెందిన Kethavath Santhosh S/o Kethavath Chatru, aged 29 years, Occ: Agriculture, R/o H.No.8-84, Rukkannapally Village, Ghanpur Mandal, Wanaparthy Dist. నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగానీ, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్థి వివరాలు: Residential H.No.2-83/1, Northern Side, an extent of 276.66 Sq.Yards, RCC Roof plinth area 820 sq.fts., situated within the limits of Rukkannapally Village, Ghanpur Mandal, Wanaparthy Dist.,

హద్దులు : **East :** 16 ft. Road, **West:** Open place of Kethavath Bheemudu, **North:** House of Kethavath Umla, **South:** House of Kethavath Chandru

**K. CHANDRA MOULI** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.217 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar ... **Disputant**
And
M. Venkatesh and others ... **Opponents**

**NOTICE**

To
1) M. Venkatesh S/o M. Gemya, age 43 years, H.No.3-78, Mangali Kunta thanda, Malleboinpally, Jadcherla, Mahabubnagar Dist. 9010677724.
2) J. Chandru S/o J. Pathya Naik, age 52 years, Lineman, AE/OP/Midjil, Jadcherla Division, T.S.S.P.D.C.L., Mahabubnagar Dist. 8143055780
3) M. Vijaya Laxmi D/o M. Gemya, age 38 years, Junior Assistant, Govt. High School, Madina Masjid, Mahabubnagar. 8639025579.
5) Ravinder Naik S/o P. Chandu Naik, age 43 years, Police constable, P.S. - Alampur, Jogulamba Gadwal Dist. 8008040111. **Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.212 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
Ramesh and others ... **Opponents**

**NOTICE**

To
1) Ramesh S/o V.Halya, age 39 years, Machanpally thanda, Machanpally, Mahabubnagar Dist. 9866794828.
2) P. Raghu S/o P. Narayanana, age 35 years, Police constable - 3053, P.S. Ghanpur, Wanaparthy Dist. 8367342669
3) P. Ravinder Naik S/o P.Somla Naik, age 36 years, Police constable - 2329, P.S. Kollapur, Nagarkurnool Dist. 9440655072.
4) Subash Rathod S/o Somla Nayak, age 50 years, Police constable - 1898, P.S, Narayanpet, Mahabubnagar Dist. 9441717229

**Opponents No.**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **01-07-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్లు పోయినవి**

★ తేది 10-12-2022 నాడు TSRTC బస్సులో నాగర్‌కర్నూల్ నుండి కొల్లపూర్ ప్రమాణం చేయు క్రమంలో షబానా బేగం తండ్రి అబ్దుల్‌ఖాదర్ R/o కొల్లాపూర్ గారి ఒరిజినల్ సర్టిఫికేట్లు, ప్లాట్ల డాక్యుమెంట్లు గల బ్యాగు పోయినది. కావున ఎవరికైనా దొరికితే ఈ ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్:9949059963.
NT-MBNR

**WANTED**

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794